| 20వ అధ్యాయము | | **Luke Chapter 20** |
|---|---|---|
| ఆ దినములలో ఒకనాడు ఆయన దేవాలయములో ప్రజలకు బోధించుచుసువార్తనుప్రకటించుచున్నప్పుడు ప్రధాన యాజకు లును శాస్త్రులును పెద్దలతో కూడా ఆయన మీదికి వచ్చి, | 1 | And it **came** to pass, that on one of those days, as he taught the people in the temple, and preached the gospel, the chief priests and the scribes came upon him with the elders, Matt 21:23 |
| నీవు ఏ అధికారము వలన ఈ కార్యము చేయుచున్నావో ఈ అధికారము నీకెవడు ఇచ్చెనో మాతో చెప్పుమని ఆయన నడిగిరి. | 2 | And spake unto him, saying, Tell us, by what **authority** doest thou these things? or who is he that gave thee this authority? Matt 21:23 Mark 11:28, Acts 4:7 |
| అందుకాయన–"నేనును మిమ్మునొక మాట అడుగుదును అది నాతో చెప్పుడి, | 3 | And he answered and said unto them, ***I will also ask you one thing; and answer me:*** |
| యోహాను ఇచ్చిన బాప్తిస్మము పరలోకమునుండి కలిగినదా? మనుష్యులనుండికలిగినదా? "అనివారి నడుగగా, వారుమనము | 4 | ***The baptism of John, was it from heaven, or of men?*** |
| పరలోకము నుండి కలిగినదని చెప్పిన యెడల ఆలాగైతే మీరెందుకు అతనిని నమ్మలేదని ఆయన మనలనడుగును, | 5 | And they reasoned with themselves, saying, If we shall say, From heaven; he will say, Why then believed ye him not? |
| మనుష్యుల వలన కలిగినదని చెప్పిన యెడల ప్రజలందరు మనలను రాళ్ళతో కొట్టుదురు. ఏలయనగా యోహాను ప్రవక్త యని అందరును రూఢిగా నమ్ముచున్నారని తమలో తాము ఆలోచించుకొని, | 6 | But and if we say, Of men; all the people will stone us: for they be persuaded that John was a **prophet**. Matt 14:5, Matt 21:26 |
| అది ఎక్కడ నుండి కలిగినదో మాకు తెలియదని ఆయనకు ఉత్తరమిచ్చిరి. | 7 | And they answered, that they could not tell whence it was. |
| అందుకు యేసు – "ఏ అధికారము వలన ఈ కార్యములు చేయుచున్నానో నేనును మీతో చెప్పను" అని వారితో అనెను. | 8 | And Jesus said unto them, ***Neither tell I you by what authority I do these things.*** |
| అంతట ఆయన ప్రజలతో ఈ ఉపమానము చెప్పసాగెను – "ఒక మనుష్యుడు ద్రాక్ష తోట నాటించి, కాపులకు గుత్త కిచ్చి దేశాంతరము పోయి బహు కాలముండెను. | 9 | Then began he to speak to the people this parable; ***A certain man planted a vineyard, and let it forth to husbandmen, and went into a far country for a long time.*** **Psa 80:9, Song 8:11, Isa 5:1, Jer 2:21**, Matt 21:33, Mark 12:1 |
| పంట కాలమందు అతడు ద్రాక్ష తోట పంటలో తన భాగమిమ్మని ఆ కాపుల యొద్దకు తన దాసుని పంపగా, ఆ కాపులు అతనిని కొట్టి వట్టి చేతులతో పంపి వేసిరి | 10 | ***And at the season he sent a servant to the husbandmen, that they should give him of the fruit of the vineyard: but the husbandmen beat him, and sent him away empty.*** |
| మరల అతడు మరియొక దాసుని పంపగా వారు వానిని కొట్టి అవమానపరచి వట్టి చేతులతో పంపివేసిరి. | 11 | ***And again he sent another servant: and they beat him also, and entreated him shamefully, and sent him away empty.*** |
| మరలా అతడు మూడవ వానిని పంపగా, వారు వానిని గాయపరచి వెలుపలకు త్రోసివేసిరి. | 12 | ***And again he sent a third: and they wounded him also, and cast him out.*** |
| అప్పుడా ద్రాక్షతోట యజమాని నేనేమి చేతును,? నా ప్రియ కుమారుని పంపెదను ఒక వేళ వారు అతనిని సన్మానించెదరనుకొనెను. | 13 | ***Then said the lord of the vineyard, What shall I do? I will send my beloved son: it may be they will reverence him when they see him.*** |
| అయినను ఆ కాపులు అతని జూచి – ఇతడు వారసుడు ఈ స్వాస్థ్యము మనదగునట్లు ఇతని చంపుదము రండని ఒకనితో నొకడు ఆలోచించుకొని, | 14 | ***But when the husbandmen saw him, they reasoned among themselves, saying, This is the heir: come, let us kill him, that the inheritance may be ours.*** |
| అతనిని ద్రాక్షతోట వెలుపలికి త్రోసివేసి చంపిరి. కాబట్టి ఆ ద్రాక్షతోట యజమాని వారికేమి చేయును? | 15 | ***So they cast him out of the vineyard, and killed him. What therefore shall the lord of the vineyard do unto them?*** |
| అతడు వచ్చి ఆ కాపులను సంహరించి తన ద్రాక్ష తోటను ఇతరులకిచ్చును" అని ఆయన చెప్పగా వారు విని– అట్లు కాకపోవును గాకనిరి. | 16 | ***He shall come and destroy these husbandmen, and shall give the vineyard to others.*** And when they heard it, they said, God forbid. Matt 21:41 |

| | | |
|---|---|---|
| ఆయన వారిని జూచి - "ఆలాగైతే ఇల్లు కట్టువారు నిషేధించిన రాయి మూలకు తలరాయి ఆయెను అని వ్రాయబడిన మాట ఏమిటి ? | 17 | And he beheld them, and said, ***What is this then that is written, The stone which the builders rejected, the same is become the head of the corner?*** **Psa 118:22, Matt 21:42, Mark 12:10, Acts 4:11, Eph 2:20, 1st Pet 2:7** |
| ఈ రాతి మీద పడు ప్రతివాడును తునకలై పోవును గాని అది ఎవని మీద పడునో వానిని నలిచేయును" అనెను. | 18 | ***Whosoever shall fall upon that stone shall be broken; but on whomsoever it shall fall, it will grind him to powder.*** |
| ప్రధాన యాజకులును శాస్త్రులును తమ్మును గూర్చి ఈ ఉపమానము ఆయన చెప్పెనని గ్రహించి, ఆ ఘడియలోనే ఆయనను బలాత్కారముగా పట్టుకొన సమయము చూచిరి గాని జనులకు భయపడిరి. | 19 | And the chief priests and the scribes the same hour sought to lay hands on him; and they feared the people: for they perceived that he had spoken this parable against them. |
| వారాయనను కనిపెట్టుచు అధిపతి వశమునకును అధికారమునకును ఆయనను అప్పగించుటకై ఆయన మాటలయందు తప్పు పట్టవలెనని తాము నీతిమంతులమని అనిపించుకొను వేగులవారిని ఆయన యొద్దకు పంపిరి. | 20 | And they watched him, and sent forth spies, which should feign themselves just men, that they might **take hold** of his words, that so they might deliver him unto the power and authority of the governor. Matt 22:15, Mark 12:13 |
| వారు వచ్చి - బోధకుడా, నీవు న్యాయముగా మాటలాడుచు బోధించుచున్నావు నీవెవనియందును మోమాటము లేక సత్యము గానే దేవుని మార్గమును బోధించుచున్నావని ఎరుగుదుము. | 21 | And they asked him, saying, Master, we know that thou sayest and teachest rightly, neither acceptest thou the person of any, but teachest the way of God truly: |
| మనము కైసరుకు పన్ను యిచ్చుట న్యాయమా? కాదా? అని ఆయన నడిగిరి. | 22 | Is it lawful for us to give tribute unto Caesar, or no? |
| ఆయన వారి కుయుక్తిని గుర్తెరిగి, "మీరు నన్నెందుకు శోధించుచున్నారు? | 23 | But he perceived their craftiness, and said unto them, ***Why tempt ye me?*** |
| ఒక దేనారము నాకు చూపించుడి, దీని మీద రూపమును పై వ్రాతము ఎవనివి?" అని అడుగగా వారు కైసరువనిరి. | 24 | ***Shew me a penny. Whose image and superscription hath it?*** They answered and said, Caesar's. |
| అందుకాయన- "ఆలాగైతే కైసరువి కైసరునకును దేవునివి దేవునికిని చెల్లించుడి" అని వారితో చెప్పెను | 25 | And he said unto them, ***Render therefore unto Caesar the things which be Caesar's, and unto God the things which be God's.*** |
| వారు ప్రజల యెదుట ఈ మాటలో తప్పు పట్ట నేరక ఆయన ప్రత్యుత్తరమునకు ఆశ్చర్యపడి ఊరకుండిరి. | 26 | And they could not take hold of his words before the people: and they marvelled at his answer, and held their peace. |
| పునరుత్థానము లేదని చెప్పెడి సద్దూకయులు కొందరు ఆయన యొద్దకు వచ్చి ఆయనను ఇట్లడిగిరి. | 27 | Then came to him certain of the **Sadducees**, which deny that there is any resurrection; and they asked him, Matt 22:23, Mark 12:18 |
| బోధకుడా, భార్య బ్రతికి యుండగా ఒకని సహోదరుడు సంతానము లేక చనిపోయిన యెడల, అతని సహోదరుడతని భార్యను పెండ్లి చేసుకొని తన సహోదరునికి సంతానము కలుగజేయవలెనని మోషే మనకు వ్రాసి యిచ్చెను. | 28 | Saying, Master, Moses wrote unto us, If any man's brother die, having a wife, and he die without children, that his brother should take his wife, and **raise** up seed unto his brother. Gen 38:8, Deut 25:5, Matt 22:24, Mark 12:19 |
| ఏడుగురు సహోదరులుండిరి. మొదటి వాడొక స్త్రీని పెండ్లి చేసుకొని సంతానము లేక చనిపోయెను. | 29 | There were therefore seven brethren: and the first took a wife, and died without children. |
| రెండవవాడును మూడవవాడును ఆమెను పెండ్లి చేసుకొనిరి. | 30 | And the second took her to wife, and he died childless. |
| ఆ ప్రకారమే ఏడుగురును ఆమెను పెండ్లాడి సంతానము లేకయే చనిపోయిరి. | 31 | And the third took her; and in like manner the seven also: and they left no children, and died. |
| పిమ్మట ఆ స్త్రీయు చనిపోయెను. కాబట్టి | 32 | Last of all the woman died also. |
| పునరుత్థానములో ఆమె వారిలో ఎవరికి భార్యగా నుండును? ఆ ఏడుగురుకిని ఆమె భార్యగా నుండెను గదా అనిరి. | 33 | Therefore in the resurrection whose wife of them is she? for seven had her to wife. |
| అందుకు యేసు- "ఈ లోకపు జనులు పెండ్లి చేసుకొందురు, పెండ్లి కియ్యబడుదురు గాని, | 34 | And Jesus answering said unto them, ***The children of this world marry, and are given in marriage:*** |

| | | |
|---|---|---|
| పరమును మృతుల పునరుత్థానమును పొందుటకు యోగ్యులని ఎంచబడినవారు పెండ్లి చేసికొనరు, పెండ్లి కియ్యబడరు. | **35** | ***But they which shall be accounted worthy to obtain that world, and the resurrection from the dead, neither marry, nor are given in marriage:*** |
| వారు పునరుత్థానములో పాలివారై యుండి దేవదూత సమానులును దేవుని కుమారులునై యుందురు గనుక వారికను చావనేరరు. | **36** | ***Neither can they die any more: for they are equal unto the angels; and are the children of God, being the children of the resurrection.*** |
| పొదను గురించిన భాగములో ప్రభువు అబ్రాహాము దేవుడనియు ఇస్సాకు దేవుడనియు యాకోబు దేవుడనియు చెప్పుచూ మృతులు లేతురని మోషే సూచించెను. | **37** | ***Now that the dead are raised, even Moses shewed at the bush, when he calleth the Lord the God of Abraham, and the God of Isaac, and the God of Jacob.*** **Exod 3:6, Matt 22:32, Mark 12:26, Acts 7:32** |
| ఆయన సజీవులకే దేవుడు గాని మృతులకు దేవుడు గాదు ఆయన దృష్టికి అందరును జీవించియున్నారు" అని వారికి ఉత్తర మిచ్చెను. | **38** | ***For he is not a God of the dead, but of the living: for all live unto him.*** |
| గనుక శాస్త్రులలో కొందరు- బోధకుడా, నీవు యుక్తముగా చెప్పితివనిరి. | **39** | Then certain of the scribes answering said, Master, thou hast well said. |
| తరువాత వారాయనను మరేమియు అడుగ తెగింపలేదు | **40** | And after that they durst not ask him any question at all. |
| యేసు వారితో "క్రీస్తు దావీదు కుమారుడని జనులేలాగు చెప్పుచున్నారు? | **41** | And he **said** unto them, ***How say they that Christ is David's son?*** **Matt 22:41, Mark 12:35** |
| నేను నీ శత్రువులను నీ పాదములకు పాద పీఠముగా ఉంచువరకు నీవు నా కుడి పార్శ్వమున కూర్చుండుమని ప్రభువు నా ప్రభువుతో చెప్పెను. | **42** | ***And David himself saith in the book of Psalms, The LORD said unto my Lord, Sit thou on my right hand,*** **Psa 110:1 Matt 22:44 Mark 12:36 Acts 2:34 Heb 1:13** |
| అని కీర్తనల గ్రంథములో దావీదే చెప్పియున్నాడు. | **43** | ***Till I make thine enemies thy footstool.*** **Ps 110:1, 1st Cor 15:25** |
| దావీదు ఆయనను ప్రభువని చెప్పిన యెడల ఆయన ఏలాగు అతని కుమారుడగును" అని చెప్పెను. | **44** | ***David therefore calleth him Lord, how is he then his son?*** |
| ప్రజలందరు వినుచుండగా ఆయన తన శిష్యులతో - | **45** | Then in the audience of all the people he said unto his disciples, |
| "శాస్త్రులను గూర్చి జాగ్రత్త పడుడి. వారు నిలువు టంగీలు ధరించుకొని తిరుగ గోరుచు సంత వీధులలో వందనములను, సమాజ మందిరములలో అగ్రపీఠము లను, విందులలో అగ్ర స్థానములను కోరుదురు. | **46** | ***Beware of the scribes, which desire to walk in long robes, and love greetings in the markets, and the highest seats in the synagogues, and the chief rooms at feasts;*** **Matt 23:6, Mark 12:38** |
| వారు విధవరాండ్ర ఇండ్లను దిగమ్రింగుచు మాయ వేషముగా దీర్ఘప్రార్థనలు చేయుదురు. వారు మరి విశేషముగా శిక్ష పొందుదురు" అని చెప్పెను. | **47** | ***Which devour widows' houses, and for a shew make long prayers: the same shall receive greater damnation.*** **Ezek 22:25, Matt 23:14, Mark 12:40, 2nd Tim 3:6, Titus 1:11** |